


@netifocusnews @focustv http://epaper.netifocusnews.com www.netifocusnews.com TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | హైదరాబాద్ | బుధవారం 01, జనవరి 2025 | పేజీలు: 04

# న్యూ జోష్..

- జోరుగా కేక్‌ల విక్రయాలు
- రద్దీగా రహదారులు, షాపింగ్‌మాల్స్
- దేశవ్యాప్తంగా అంబరాన్నంటిన నూతన సంబరాలు
- చరిత్రలోకి జారుకున్న 2024
- కొత్త అడుగుల్లోకి ప్రవేశించిన ప్రపంచం
- నూతన సంవత్సరంలోకి తొలిగా కిరిబాటి దీవులు
- తరవాత క్రమంలో న్యూజిలాండ్ ప్రవేశం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 31:

దేశవ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలు అంబరాన్నంటాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా వేడుకలు జరిగాయి. ప్రజలందరూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. టపాసుల మోతలతో గ్రాండ్‌గా న్యూ ఇయర్ వేడుకలు చేసుకుని కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టారు. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్, విజయవాడ, విశాఖపట్నంలో న్యూ ఇయర్ జోష్ కనిపించింది. యువత రోడ్ల మీదకు వచ్చి న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి కొత్త సంవత్సరానికి వెల్‌కమ్ పలికారు.



## సమిష్టి కృషితో వికసిత భారత్

- కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మోడీ



న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 31:

నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టబోతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివ రిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. 'సమష్టిగా ప్రయాత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం. మిగతా 2లో..



## కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

- తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
- తీర్పు వెలువడే వరకు మధ్యంతర ఉత్తర్వులు పొడిగించబడతాయన్న హై కోర్టు

➤ వివరాలు 02లో..

# 4న తెలంగాణ కేబినెట్ సమావేశం

- రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ
- యాదగిరిగుట్ట బోర్డు నియామకం పైనా చర్చకు అవకాశం
- సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ



హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 31:

తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాల యంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశ ముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బు లు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటిం చారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దర ఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలు స్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా మిగతా 2లో..



## సాగు చేసే ప్రతి రైతుకూ 'భరోసా' ఇవ్వాలి

- ఇది నా వ్యక్తిగత అభిప్రాయం
- పథకంపై మంత్రివర్గ ఉపసంఘం చర్చిస్తోంది
- మంత్రివర్గ భేటీలోనే విధివిధానాలపై నిర్ణయం: తుమ్మల

సత్తుపల్లి/హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 31:

రైతుగా, వ్యవసాయ శాఖ మంత్రిగా పంట సాగు చేసే ప్రతి ఒక్క రైతుకూ ఏ రకమైన కోత లేకుండా రైతు భరోసా అందాలనేది తన వ్యక్తిగత అభిప్రాయమని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మిగతా 2లో..



# కొత్త ఏడాదిలో సన్నబియ్యంతో అన్నం

- పాఠశాల, వసతి గృహ విద్యార్థులకు అందిస్తాం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- గురుకుల పాఠశాల సందర్శన
- విద్యార్థులతో కలిసి భోజనం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 31:

తెలంగాణ విద్యా వ్యవస్థను మార్చడంలో సమీకృత గురుకులాలు కీలక పాత్రను పోషిస్తు న్నాయని, నూతన సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో సన్న బియ్యంతో భోజ నం అందించనున్నామని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మంగళవారం రాత్రి ఆయన మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
బుధవారం 01, జనవరి 2025

# న్యూ జోష్..

**న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 31:**

ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్రగా మిగలనుంది.అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని.. కొత్త అడుగులు వేయడానికి ప్రపంచం సిద్ధం అవుతోంది. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త ఏడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి ప్రవేశించింది. న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగుపెట్టారు. భారత్‌లో కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆ దేశం కొత్త ఏడాదిని స్వాగతించింది. ఆనందోత్సాహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు సిద్ధమయ్యారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు అట్టహాసంగా మొదలు అయ్యాయి. ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలవుతుంది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెడుతుంది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్తాయి. సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి భారత్‌తో పాటు శ్రీలంకలోనూ జనవరి ఒకటి వస్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపా దేశాలతో పాటు కాంగో, అంగోలా, కామెరూన్ లాంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. భారత్ తర్వాత అయిదున్నర గంటలకు ఇంగ్లండ్‌లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు. రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి.

## దల్లేవాల్‌కు వైద్య సాయం

**- మరింత గడువు కోరిన పంజాబ్ ప్రభుత్వం**
**- జనవరి 2కు విచారణ వాయిదా వేసిన సుప్రీం**

**న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 31:**

రైతుల డిమాండ్ల సాధనకై రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ గత 36 రోజులుగా అమరణ నిరహార దీక్ష కొనసాగిస్తున్నారు. దీంతో ఆయన ఆరోగ్యం రోజు రోజుకు క్షీణిస్తుండటం తో తగిన వైద్య సహాయం అందించాలని డిసెంబర్ 20న సుప్రీంకోర్టు పంజాబ్ సర్కార్ కి ఆదేశాలు జారీ చేసింది. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించడానికి తమకు మరింత సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో.. దానికి ఒప్పుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను జనవరి 2వ తేదీకి వాయిదా వేసింది. అయితే, పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్లతో నవంబర్ 26 నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్- హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం దగ్గర దీక్ష చేపట్టారు. దీంతో ఆయన ఆరోగ్యం క్షీణిస్తుండటంతో తక్షణమే వైద్య సహాయం అందించాలని అత్యున్నత న్యాయస్థానం అక్కడి ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. కానీ, దల్లేవాల్‌కు వైద్యం అందించడానికి వెళ్తే రైతు సంఘాలు అడ్డుకుంటున్నాయి.. కనీసం ఐవీ ఫ్లూయిడ్స్‌నైనా ఇవ్వడానికి అవకాశం రావడం లేదని సుప్రీంకోర్టు ముందు పంజాబ్ ప్రభుత్వం నిస్సహాయత వ్యక్తం చేసింది. కాగా, బలవంతంగా తరలిస్తే ఇరువైపులా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టులో పంజాబ్ సర్కార్ తేల్చి చెప్పింది. దీనికోసం మరింత సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని అడగటంతో.. ప్రభుత్వం విన్నపం మేరకు కోర్టు మరో మూడు రోజుల గడువు ఇచ్చిందని పంజాబ్ ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ గుర్మీందర్ సింగ్ వెల్లడించారు. నిరసన తెలియజేస్తున్న రైతులతో అధికారులు చర్చలు కొనసాగిస్తున్నారు.. దల్లేవాల్‌ను సమీపంలోని తాత్కాలిక ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

## డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో సినీతారలు

**- ఆలోచింప చేసేలా ప్రభాస్ సందేశం**

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 31:**

డ్రగ్స్‌పై సినీతారలు స్పందించాలన్న ఇసెం సూచన మేరకు పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ అవగాహన వీడియో ఇపుడు ఆలోచింపజేస్తుంది. మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ రెబల్ స్టార్ ప్రభాస్ ఇచ్చిన సందేశం ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. 'లైఫ్ లో మనకి బోలెడన్నీ ఎంజాయ్ మెంట్స్ ఉన్నాయి.. కావలసినంత వినోదం ఉంది.. మనల్ని ప్రేమించే మనుషులు.. మన కోసం బ్రతికే మనవాళ్ళు మనకి ఉన్నప్పుడు.. ఈ డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్?.. ఈరోజు నుండి డ్రగ్స్ కి గుడ్ బై చెప్పండి.. మీకు తెలిసిన వారెవరైనా డ్రగ్స్ కి బానిసలైతే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వగలరు'అంటూ ప్రభాస్ తెలిపారు. అయితే, డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ మహా కార్యంలో టాలీవుడ్ హీరోలు, హీరోయిన్స్ తమ సందేశాలను వీడియోల ద్వారా తెలుపుతున్నారు. అయితే, మరికొన్ని గంటల్లో 2024కు ఎండ్ కార్డ్ పడనుంది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు అందరిలో ఉత్సాహం మొదలైంది. ఈ క్రమంలో ప్రభుత్వం, పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎందుకంటే, తాగి నడుపుతూ ప్రమాదాలు, డ్రగ్స్ తీసుకుని అత్యాచారాలు ఎక్కువ అవుతున్నాయి. కనుకే, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, నడుచుకోవాలని జాగ్రత్త చెబుతూ.. హెచ్చరిస్తున్నారు.

## ముంబై-నాగ్‌పూర్ మహామార్గ్‌లో భారీగా ట్రాఫిక్ జామ్

**- పంచర్ కావడంతో నిలిచిన 50 ట్రక్కులు, కార్లు**

**ముంబై, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 31:**

మహారాష్ట్రలోని ముంబై-నాగ్‌పూర్ సమృద్ధి మహామార్గ్‌లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో మాలేగావ్, వనోజా టోల్ ఎ÷-లాజా మధ్య హైవేపై ఓ ఐరన్ బోర్డు ఒక్కసారిగా విరిగి కింద పడింది. దీంతో సుమారు 50కి పైగా ట్రక్కులు, కార్లు పంచర్ కావడంతో ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొనింది. ఇక, వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించకపోవడంతో అర్ధరాత్రి వరకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా, నాగ్‌పూర్-ముంబై మధ్య సమృద్ధి మహా మార్గ్‌ను నిర్మిస్తున్నారు. మొత్తం 701 కిలో మీటర్ల పొడవైన ఈ రహదారిని ప్రస్తుత ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కళల ప్రాజెక్టుగా చెబుతున్నారు. ఇప్పటికే, ఈ ఎక్స్‌ప్రెస్ వేలో రెండు దశల పనులు వేగంగా పూర్తయ్యాయి. దీంతో 600 కిలో మీటర్లు అందుబాటులోకి రాగా, డిజైన్ లోపాలతో హైవేపై తరచూ ప్రమాదాలు కొనసాగుతున్నాయి.

# 4న తెలంగాణ కేబినెట్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి..)

చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు.

కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రాయాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది .

## కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

- తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
- తీర్పు వెలువడే వరకు మధ్యంతర ఉత్తర్వులు పొడిగించబడతాయన్న హై కోర్టు

**హైదరాబాధ్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 31:**

ఫార్ములా-ఈ రేస్ కేసులో ఏసీబీ దాఖలు చేసిన కేసును క్వాష్ చేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ఏసీబీకి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తీర్పు వచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశించింది. గతంలో కేటీఆర్‌ను అరెస్టు చేయకుండా ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. ఫార్ములా ఈ-కారు రేసింగ్ కేసులో తనపై ఏసీబీ నమోదు చేసిన కేసులను కొట్టివేయాలని కోరుతూ కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై జస్టిస్ లక్ష్మణ్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. కేటీఆర్ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు. ఈ కేసులో కేటీఆర్‌కు సెక్షన్ 409 వర్తించదని, ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో నిధుల దుర్వినియోగం జరుగలేదని స్పష్టం చేశారు. సొంత ప్రయోజనాలకు ఆ నిధులను కేటీఆర్ వాడుకోలేదని.. మొత్తం వ్యవహారంలో కేటీఆర్ ఒక్క రూపాయి లబ్ధి పొందలేదని చెప్పారు. కేటీఆర్‌కు 409 అప్లయ్ చేస్తే.. గందరగోళం నెలకొనే అవకాశం ఉందని.. ఇకపై దేశంలో ఏ మంత్రి సైతం ఫైళ్లపై సంతకాలు చేయబోరన్నారు. అందుకు బాంబే హైకోర్టు నుంచి ఇప్పటి వరకు అన్ని కేసుల ఉదాహరణలను అందజేస్తామని చెప్పారు. అనుమతి తీసుకోలేదనే విషయానికి సెక్షన్ 405 వర్తించదని చెప్పారు. కేటీఆర్ మంత్రిగా నిర్ణయం తీసుకున్నారన్నారు. బ్యాంకింగ్ చానల్స్ ద్వారానే నిధులు ఆర్గనైజింగ్ సంస్థకు వెళ్లాయని.. ఏసీబీ అధికారులు చెబుతున్న రూ.8కోట్లు సైతం కేటీఆర్ ఖాతాలోకి వెళ్లవని.. ఆ డబ్బులన్నీ నిర్వాహకులకు వెళ్లాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కోర్టు బీఎన్ఎస్ వచ్చాక ఐపీసీ కింద ఎందుకు కేసు నమోదు చేశారని ఏసీబీని ప్రశ్నించింది. 14 నెలల కిందటనే నేరం జరిగిందని.. ఐపీసీ సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లుగా కోర్టుకు ఏసీబీ తరఫున ఏజీ తెలిపారు. డబ్బు చేరిన వ్యక్తిని నిందితుడిగా ఎందుకు చేర్చలేదని.. ఆ విదేశీ సంస్థ పేరు ఏంటని ప్రశ్నించింది. ఎఫ్ఈవో వివరాలను కేటీఆర్ తరఫు న్యయవాది కోర్టుకు తెలిపారు. ఆ తర్వాత ఏసీబీ తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. రేసు వ్యవహారంలో ఒప్పందం జరుగక ముందే చెల్లింపులు చేశారని.. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46కోట్లు చెల్లించినట్లుగా చెప్పారు. రేసింగ్ వ్యవహారంలో సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేసినట్లుగా ఏజీ కోర్టుకు తెలిపారు. ఈ సందర్భంగా కేసు విచారణ ఏ దశలో ఉందని కోర్టు ఏజీని ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. విచారణ జరిపితే అన్ని ఆధారాలు బయటపడుతాయని చెప్పారు. ఇప్పటికే ఫిర్యాదుదారుడైన దాన కిశోర్ వాంగ్మూలం నమోదు చేశామని ఏజీ చెప్పారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా? అని ప్రశ్నించింది. అయితే, ఎవరూ పిటిషన్లు దాఖలు చేయలేదని ఏజీ కోర్టుకు వివరించారు.

## కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ

- ఆగస్ట్ 15 నాటికి సత్తుపల్లి, అశ్వారావుపేటకు సాగునీరు
- రూ.700 కోట్లతో మున్నేరుకు ఇరువైపులా కాంక్రీట్ వాల్స్ నిర్మాణం చేస్తాం
- సంక్రాంతి రోజున మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు శంకుస్థాపన
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 31:**

ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వైద్య, విద్యా రంగంలో మోడల్‌గా నిర్మాణం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగర వాసులకు పర్యాటక ఆహ్లాదం కోసం వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. 500 ఎకరాల్లో ఉన్న వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను ఏకో పార్క్‌లా అభివృద్ధి చేస్తామని అన్నారు. చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఖమ్మం ఖిల్లాపై రోప్ వే ఏర్పాటు చేస్తామన్నారు. లకారం ట్యాంక్ బండ్ వద్ద శిల్పారామం ఏర్పాటు ప్రతిపాదన ఉందని చెప్పారు. మున్నేరు వరద గండం లేకుండా రూ.700 కోట్లతో మున్నేరుకు ఇరువైపులా కాంక్రీట్ వాల్స్ నిర్మాణం చేస్తామని తెలిపారు. రూ.220 కోట్లతో ఫ్లడ్ వాటర్ మళ్లింపు కోసం డ్రైనేజ్ నిర్మాణం చేపట్టామన్నారు. రఘునాథపాలెం దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ సాగర్ కెనాల్‌పై లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి రోజున మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తన పదవి కాలంలోనే పూర్తి చేయాలనేది తన కోరిక అని ఉద్ఘాటించారు. ప్రకాశ్ నగర్ మున్నేరు హై లెవల్ బ్రిడ్జి మరమ్మత్తు పనులు రెండు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. నిజాం కాలం నాటి కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టామని అన్నారు. ఖమ్మం నగరానికి కేబుల్ బ్రిడ్జి ఐకానిక్‌గా మారుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

ఖమ్మం నగరం చుట్టూ నేషనల్ హైవేలతో రింగ్ రోడ్ నిర్మాణానికి వెసులుబాటు కల్పిస్తామని అన్నారు. హైదరాబాద్ ఓ.అర్.ఆర్ మాదిరిగా ఖమ్మానికి రింగ్ రోడ్ నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించారు. ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మం మారుతుందని అన్నారు. తన చిరకాల కోరిక గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడమని ఉద్ఘాటించారు. వచ్చే ఆగస్ట్ 15వ తేదీ నాటికి యాతాల కుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి, అశ్వారావుపేటకు సాగునీరు అందిస్తామని తెలిపారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే పాలేరు వరకు గోదావరి నీళ్లు వస్తాయని తెలిపారు. సీతమ్మ సాగర్ పూర్తయితే పోలవరం టూ సీతమ్మ సాగర్ అక్కడ నుంచి సమ్మక్క సాగర్ ఆ తర్వాత మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజ్ వరకు నౌకాయానం ప్రతిపాదన ఉందని అన్నారు. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రికి రైల్వేలైన్ ఏర్పాటుతో భక్తులకు, పర్యాటకులకు ఎంతో సౌకర్యం ఉంటుందని తెలిపారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నామన్నారు. కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుపై నిపుణులు నివేదిక తయారు చేస్తున్నారని చెప్పారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులతో ప్రజాదీవెనలతో తనకు సేవ చేసే భాగ్యం దక్కిందని అన్నారు. తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సమిష్టి కృషితో వికసిత భారత్

(మొదటి పేజీ తరువాయి..)

2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.

## సాగు చేసే ప్రతి రైతుకూ 'భరోసా' ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి..)

రైతు భరోసా పథకానికి సంబంధించిన విధివిధానాలపై ప్రభుత్వం ఇంకా ఏ విధమైన నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కొన్ని మీడియా సంస్థలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని కోరారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలోని తన వ్యవసాయ క్షేత్రంలో మం గళవారం మంత్రి విలేకరులతో మాట్లాడారు. రైతుభరోసా విధివిధా నాలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం చర్చి స్తోందని చెప్పారు. మంత్రివర్గ సమావేశంలోనూ చర్చించిన తరువాతే ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయమే తుది నిర్ణయం అని పేర్కొన్నారు. రైతుభరోసాపై ప్రభుత్వ నిర్ణయం జరిపోయిందంటూ కొన్ని మీడియా సంస్థలు, ప్రతిపక్షాలు ప్రచారం చేయటం తగదన్నారు. రైతుభరోసా పథకంలో రైతుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం జరుగుతోందనే ప్రచారంలోనూ వాస్తవం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్ణయమే తీసుకోనప్పుడు రైతుల సంఖ్యను తగ్గిస్తున్నట్లు ఎలా చెబుతారన్నారు. మంత్రివర్గ ఉపసంఘంలో రైతుభరోసా విధివిధానాలపై చర్చ మాత్రమే చేశామన్నారు. సాగు చేసే ప్రతి ఒక్క రైతుకు ఆర్థిక వెసులుబాటు కలిగించాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుభరోసాకు సంబంధించి రైతులకు మేలు చేసే సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. పథకం విధివిధానాలు ఉపసంఘం చర్చల స్థాయిలోనే ఉన్న కారణంగా తాను ఇంతకు మించి ఏమీ మాట్లాడలేనన్నారు. అలాగే, రాష్ట్రంలోని ప్రతి ఉమ్మడి జిల్లాలో కనీసం ఒక పామాయిల్ ప్యాక్టరీ నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

**యాసంగిలో సుమారు 70 లక్షల ఎకరాల్లో పంటల సాగు**

పంటలు సాగుచేసే భూములకే రైతు భరోసా ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వం ప్రాథమిక నిర్ణయానికి వచ్చిన నేపథ్యంలో నిధుల సర్దుబాటుపై చర్చ జరుగుతోంది. సంక్రాంతి తర్వాత రైతుభరోసా చెల్లింపులు ప్రారంభిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అయితే ఎన్నికల హామీ మేరకు ఎకరానికి రూ.7,500 చొప్పున పంపిణీ చేయాల్సి ఉంది. ఈ యాసంగిలో సుమారు 70 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయనే అంచనాలున్నాయి. రైతుభరోసా ఇవ్వాలంటే.. రూ.5,250 కోట్ల నిధులు సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. ధరణి రికార్డుల ప్రకారం రాష్ట్రంలో కోటిన్నర ఎకరాల భూమి వ్యవసాయ భూముల జాబితాలో ఉన్న విషయం విదితమే! అయితే గత ప్రభుత్వం ప్రతి సీజన్‌లోనూ కోటిన్నర ఎకరాలకు రైతుబంధు పంపిణీ చేసింది. ఎకరానికి రూ.5 వేల చొప్పున గత ప్రభుత్వం చెల్లించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూ.7,500 చొప్పున చెల్లిస్తామని హామీ ఇచ్చింది. అయితే పంటలు సాగుచేయని భూములకు కూడా గత ప్రభుత్వం రూ. 21,284 కోట్లు చెల్లించిందని అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈనెల రెండో తేదీన నిర్వహించే మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మరోసారి చర్చించిన తర్వాత..4న నిర్వహించే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రైతు భరోసాపై తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

## కొత్త ఏడాదిలో సన్నబియ్యంతో అన్నం

(మొదటి పేజీ తరువాయి..)

హుజూర్‌నగర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారితో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కుటుంబాలకు దూరంగా ఉంటూ... చదువుకుంటున్న విద్యార్థులకు ఆనందాన్ని పంచేలా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సంక్షేమం కోసం పలు నిర్ణయాలు తీసుకున్నామని, డైట్ చార్జీలను 40 శాతం మేర, కాస్మటిక్ ఛార్జీలను 200 శాతానికి పైగా పెంచామని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మంది విద్యార్థులకు పోషకాలతో కూడిన భోజనం అందించడానికి వీలుగా కామన్ డైట్‌ను అమలు చేస్తున్నామన్నారు. ఐఐటీలు, ఎంబీబీఎస్ వంటి అత్యుత్తమ కోర్సులు అభ్యసించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే నిధుల నుంచి కాలేజీ ఫర్నిచర్‌కు రూ.10 లక్షలు, గ్రంథాలయ పుస్తకాలకు రూ.5 లక్షలు, క్రీడా సౌకర్యాల మెరుగుదలకు రూ.5 లక్షలు మంజూరు చేశారు. రూ.200 కోట్లతో గడ్డిపల్లిలో సమీకృత ప్రభుత్వ గురుకుల పాఠశాలను నిర్మిస్తున్నామని, తొలిదశలో రాష్ట్రవ్యాప్తంగా 28 సమీకృత గురుకులాల నిర్మాణం చేపడుతున్నామని, మలిదశలో మరో 26 నిర్మించనున్నామన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా మంత్రి బుధవారం కూడాకోదాడ ఎమ్మెల్యే పద్మావతితో కలిసి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి, అక్కడే భోజనం చేసి, విద్యార్థినులతో ముచ్చటించనున్నారు.

## మండలి సమావేశం జరపకపోవడం బాధాకరం

**- సిఎం రేవంత్ రెడ్డికి మధుసూధనాచారి లేఖ**

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-డిసెంబర్ 31:**

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపే క్రమంలో మండలి సమావేశం ఏర్పాటు చేయకపోవడం విచారకరమని తెలుపుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి బహిరంగ లేఖ రాశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు శాసన మండలిని సమావేశపరచక పోవడం భాధాకరమని మధుసూదనాచారి తన లేఖలో పేర్కొన్నారు. పెద్దల సభకు సుదీర్ఘ కాలం పని చేసిన మన్మోహన్ సింగ్‌కు రాష్ట్రంలోని పెద్దల సభ సంతాపం తెలిపితే సముచితంగా ఉండేదని ఆయన తెలిపారు. ఇది తన అభిప్రాయం కాదు శాసనమండలి హృదయ వేదన అని మధుసూదనాచారి పేర్కొన్నారు. శాసన మండలిని చిన్న చూపు చూడటం తగదు. భవిష్యత్‌లో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదు అని రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మధుసూదనాచారి సూచించారు.

# అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి

- రైతులను రాబందుల్లా దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్31)

అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని వర్గాలను నట్టేట ముంచుతుందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేయకపోగా కాంగ్రెస్ రాబందులు ఉల్టా రైతులనే దోపిడీ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జోగులాంబ జిల్లా ఐజ మండలంలో ఆర్డీఎస్ కెనాల్ కింద పండించిన వరి ధాన్యాన్ని గవర్నమెంట్ ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. చాలా చోట్ల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ల అకౌంట్‌ను తమ గుప్పిట్లో పెట్టుకొని ఇదే అదనుగా ఐకేపీ సెంటర్ల దగ్గర కాంగ్రెస్ నాయకులు రైతులను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారు. క్వింటాల్‌కు నాలుగు కిలోల చొప్పున తక్కువ తూకం వేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఒక ఎకరం 30 క్వింటాలు దిగుబడి వస్తుంది.. కావున క్వింటాల్‌కి నాలుగు కిలోల చొప్పున తీసివేస్తే ఒక ఎకరం మీద రైతు రూ. 3500లు నష్టపోతున్నారు. మళ్లీ హమాలీ పేరిట క్వింటాల్ చొప్పున రూ. 46 వసూలు చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం సగటున ఒక ఎకరానికి ఐకేపీ సెంటర్ల ద్వారా గవర్నమెంట్‌కి విక్రయిస్తే రూ. 4880లు రైతులు నష్టపోతున్నామని ఇక్కడి రైతులు ఆవేదన చెందుతున్నారని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కేసీఆర్ గవర్నమెంట్‌లో ఎకరాకు పెట్టుబడి సహాయంగా రూ. 5000 అందజేస్తే రేవంత్ రెడ్డి గవర్నమెంట్‌లో ఉల్టా ఎకరాకు రూ. 4880 నష్టపోతున్నారు. మొత్తం రైతుల నుండి దోచుకున్న సొమ్ము ఎకరాకు దాదాపు పదివేల రూపాయలన్న మాట! ఇట్ల గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ రైతులను ఇంకా ఎన్ని చోట్ల దోచుకుంటున్నారో ఈ కాంగ్రెసు కేడీలు! ఒక కన్నేసి ఉంచండి. రైతన్నలారా, తస్మాత్ జాగ్రత్త!! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.





## భగీరథమ్మ చెరువులో ఆక్రమణల కూల్చివేత

**ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా**

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్31)

హైదరాబాద్ ఖాజాగూడ భగీరథమ్మ చెరువులోని అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కుల్చివేస్తున్నారు ఖాజాగూడా భగీరథమ్మ చెరువు ఆక్రమణలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. దీంతో ఇటీవలే భగీరథమ్మ చెరువులోని ఆక్రమణలను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ క్రమంలో డిసెంబర్ 31న బఫర్ జోన్‌లో ఏర్పాటు చేసిన షెడ్ లు,ఆక్రమణలను కూల్చివేసింది.నాలుగు ఎకరాల్లో ఆక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారు. 20కి పైగా దుకాణాలను తొలగించారు. నోటీసులు ఇచ్చిన 24 గంటల్లోనే దుకాణాలను ఎలా ఖాళీ చేయాలంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను తొలగిస్తోంది.

## భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్31)

న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నిన్న ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో నిన్నటి నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మద్యం దుకాణాలకు భారీగా లిక్కర్ చేరింది. నిన్న 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇవాళ లిక్కర్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది.

**అర్ధరాత్రి వరకు మద్యం షాపులు ఓపెన్**

డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.





## పట్నం నరేందర్‌రెడ్డికి నోటీసులు

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్31)

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి బొంరాస్‌పేట పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ నేత శేఖర్‌పై రోటిబండ తండావాసులు దాడి చేసిన ఘటనలో జనవరి 2న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే రోటిబండ తండా ఘటనలో పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టు షరతులతో కూడి బెయిల్ ఇచ్చింది. అయితే బెయిల్‌పై ఉండి కూడా షరతులను ఉల్లంఘిస్తూ ప్రెస్ మీట్ పెట్టారని బొంరాస్‌పేట పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎల్లుండి విచారణకు రావాలని మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు పంపించారు.

## లాబ్‌లో పనిచేస్తున్న ఉద్యోగిపై కత్తితో దాడి

పెద్దపల్లి, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్31)

పెద్దపల్లి జిల్లాలో ఘోరం జరిగింది. గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఓ గుర్తు తెలియని వ్యక్తి కత్తులు, తల్వార్‌లతో రెచ్చిపోయాడు. కంప్యూటర్ ల్యాబ్‌లో పని చేస్తున్న ఉద్యోగిపై కత్తి, తల్వార్‌తో విచక్షణారహితంగా దాడి చేశాడు. విద్యార్థులు చూస్తుండగానే ఈ ఘటన జరిగింది. భయంతో విద్యార్థులు పరుగులు పెట్టారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఉద్యోగిని చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బాధితుడిని శ్రీనివాస్‌గా గుర్తించారు. శ్రీనివాస్‌పై దాడికి పాల్పడ్డ వ్యక్తి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది. శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## పులుల సంచారంతో గ్రామీణ ప్రాంతంలో భయాందోళనలు



నిర్మల్,నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్31)

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో చిరుతపులి సంచారం కలకలం సృష్టించింది. మంగళవారం తెల్లవారుజామున మండలంలోని కాల్వ లక్ష్మీనర సింహ స్వామి ఆలయం సమీపంలో నిర్మల్-భైంసా జాతీయ రహదారిపై వాహనదారులకు చిరుతపులి కనిపించింది. దీంతో తమ సెల్ ఫోన్లలో చిరుతను బంధించారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. కాగా, చిరుత సంచారంతో సమీపంలోని గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు.

**ఉమ్మడి ఆదిలాబాద్‌ను వణికిస్తున్న పులులు**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పులులు వణికిస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్-మంచిర్యాల జిల్లాల సరిహద్దుల్లో గతంలో ఉన్న రెండు పులులు కాస్తా.. 11కు పెరగడంతో ఇదిగో పులి.. అదిగో టైగర్ అన్న హెచ్చరికలతో స్థానికులు జంకుతున్నారు. పులుల భయంతో రోజువారీ పనులకు వెళ్లేందుకు అటవీ సమీప గ్రామాల ప్రజలు భయపడుతున్నారు. తాజాగా ఎర్రగుంట గ్రామశివారులో అటవీ అధికారులు పులి కదలికలను గుర్తించారు. మంచిర్యాల జిల్లా ముల్కల్లబీట్ పరిధి లోనూ మరో ఆడపులి సంచారాన్ని కనిపెట్టారు. ఇక్కడే మరో ఆడపులి ట్రాప్‌కెమెరాకు చిక్కింది. ఇదే ఏరియాలో మరో మగపులి సంచరిస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. మందమర్రి, అందుగులపేట, తాండూరు మండలం నీలాయిపల్లి సమీ పంలో పులి సంచారం కలకలం రేపుతోంది. బొంబాయిగూడ గ్రామ శివారులోని ఉచ్చమల్ల వాగుతో పాటు సమీప పంటచేలల్లో మేకలకాపరులు పులి పాదముద్రలను చూసినట్టు తెలిపారు. పులుల సంచారంతో అలర్ట్ అయిన అటవీశాఖ అధికారులు గ్రామాల్లో చాటింపు వేయిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.



## నా తెలంగాణలో బువ్వకోసం ఏడ్పులా

**పట్టెడన్నం కోసం పసిబిడ్డల ఆర్తనాదాలు : కేటీఆర్**

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్31)

కాంగ్రెస్ సర్కార్ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. అన్నపూర్ణ వంటి నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా అని ఆవేదన వ్యక్తం చేశా రు. 1.50 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ండిన నా తెలంగాణలో పట్టెడన్నం కోసం పసిబిడ్డలు ఆర్తనాదాలు చేస్తున్నారని అన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలన మూ లంగా ఆకలిచావులు, ఆత్మహత్యలు, వలస లు, అంబలి కేంద్రాలకు నిలయమైన తెలంగాణను పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే అన్నపూర్ణగా నిలిపామని గుర్తు చేవారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్నమో రామచంద్రా అని ఆకలి కేకలు వినిపించే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకులాల్లో చదువుకుని ఎవరెస్ట్ శిఖరాలు అధిరోహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించి విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. కానీ ఇప్పుడు అదే విద్యార్థులు గుప్పెడన్నం కోసం నేడు గుండెలవిసేలా రోదిస్తున్నారు.. సిగ్గు సిగ్గు అని విమర్శించారు. ఇది పాలకుల పాపం కానీ.. విద్యార్థులకు శాపంగా మారిందని చెప్పారు. జాగో తెలంగాణ జాగో అని ప్రజలకు పిలుపునిచ్చారు.



## కనీసం జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు

**డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కష్టాలు తెచ్చింది : హరీశ్‌రావు**

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్31)

పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయం. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6 వేల మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అయినా ఆర్పీల పెండింగ్ జీతాలను చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మహనీయులను అవమానించడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది : కేటీఆర్

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్31)

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ పర్యటనపై కేటీఆర్ మండిపడ్డారు. దేశం కోసం సర్వస్వం ధారపోసిన నేతలను అవమానపరిచే డీఎన్ఏ కాంగ్రెస్‌లోనే ఉందని అన్నారు. కాంగ్రెస్ అంటేనే మహనీయులను అవమానపరచడం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం మొత్తం విషాదంలో మునిగిపోయిన ఈ సమయంలో.. రాహుల్‌గాంధీ వియత్నాం పర్యటనకు వెళ్లడం ఆశ్చర్యకరంగా ఉందని కేటీఆర్ అన్నారు. గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కాంగ్రెస్ చేసిన అవమానాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని పేర్కొన్నారు. తమ పార్టీ, దేశం కోసం తమ జీవితాలను ధారపోసిన మహనీయులను అమానించడం కాంగ్రెస్‌కు అలవాటే అని విమర్శించారు.



## మండలి సమావేశం జరపకపోవడం బాధాకరం

**సిఎం రేవంత్ రెడ్డికి మధుసూధనాచారి లేఖ**

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్31)

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపే క్రమంలో మండలి సమావేశం ఏర్పాటు చేయకపోవడం విచారకరమని తెలుపుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి బహిరంగ లేఖ రాశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు శాసన మండలిని సమావేశపరచక పోవడం భాధాకరమని మధుసూదనాచారి తన లేఖలో పేర్కొన్నారు. పెద్దల సభకు సుదీర్ఘ కాలం పని చేసిన మన్మోహన్ సింగ్‌కు రాష్ట్రంలోని పెద్దల సభ సంతాపం తెలిపితే సముచితంగా ఉండేదని ఆయన తెలిపారు. ఇది తన అభిప్రాయం కాదు శాసనమండలి హృదయ వేదన అని మధుసూదనాచారి పేర్కొన్నారు. శాసన మండలిని చిన్న చూపు చూడటం తగదు. భవిష్యత్‌లో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదు అని రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మధుసూదనాచారి సూచించారు.

## డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో సినీతారలు

**ఆలోచింప చేసేలా ప్రభాస్ సందేశం**

హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్31)

డ్రగ్స్‌పై సినీతారలు స్పందించాలన్న ఇసెం సూచన మేరకు పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ అవగాహన వీడియో ఇపుడు ఆలోచింపజేస్తుంది. మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ రెబల్ స్టార్ ప్రభాస్ ఇచ్చిన సందేశం ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. 'లైఫ్ లో మనకి బోలెడన్నీ ఎంజాయ్ మెంట్స్ ఉన్నాయి.. కావలసినంత వినోదం ఉంది.. మనల్ని ప్రేమించే మనుషులు.. మన కోసం బ్రతికే మనవాళ్ళు మనకి ఉన్నప్పుడు.. ఈ డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్?.. ఈరోజు నుండి డ్రగ్స్ కి గుడ్ బై చెప్పండి.. మీకు తెలిసిన వారెవరైనా డ్రగ్స్ కి బానిసలైతే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వగలరు'అంటూ ప్రభాస్ తెలిపారు. అయితే, డ్రగ్స్ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ మహా కార్యంలో టాలీవుడ్ హీరోలు, హీరోయిన్స్ తమ సందేశాలను వీడియోల ద్వారా తెలుపుతున్నారు. అయితే, మరికొన్ని గంటల్లో 2024కు ఎండ్ కార్డ్ పడనుంది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు అందరిలో ఉత్సాహం మొదలైంది. ఈ క్రమంలో ప్రభుత్వం, పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎందుకంటే, తాగి నడుపుతూ ప్రమాదాలు, డ్రగ్స్ తీసుకుని అత్యాచారాలు ఎక్కువ అవుతున్నాయి. కనుకే, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, నడుచుకోవాలని జాగ్రత్త చెబుతూ.. హెచ్చరిస్తున్నారు.



## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి

బిక్కవోలు నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్31)

నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను 15 మంది లబ్ధిదారులకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక పెన్షన్ ద్వారా అందరికీ ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ముంబై-నాగ్‌పూర్ మహామార్గ్‌లో భారీగా ట్రాఫిక్ జామ్

**పంచర్ కావడంతో నిలిచిపోయిన 50 ట్రక్కులు, కార్లు**

ముంబై, నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్31)

మహారాష్ట్రలోని ముంబై-నాగ్‌పూర్ సమృద్ధి మహామార్గ్‌లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో మాలేగావ్, వనోజా టోల్ ఎలాజా మధ్య హైవేపై ఓ ఐరన్ బోర్డు ఒక్కసారిగా విరిగి కింద పడింది. దీంతో సుమారు 50కి పైగా ట్రక్కులు, కార్లు పంచర్ కావడంతో ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొనింది. ఇక, వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించకపోవడంతో అర్ధరాత్రి వరకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా, నాగ్‌పూర్-ముంబై మధ్య సమృద్ధి మహా మార్గ్‌ను నిర్మిస్తున్నారు. మొత్తం 701 కిలో మీటర్ల పొడవైన ఈ రహదారిని ప్రస్తుత ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కళల ప్రాజెక్టుగా చెబుతున్నారు.